తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
25 ఏప్రిల్ 2025
పేజీలు : 8
Follow :

### నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో

# రైస్ మిల్లులకు తరలించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి/ఓదెల,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికా ర్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, జనరల్ వార్డు, వ్యాక్సిన్ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ రోగుల సంఖ్య వివరాలు, ప్రతి రోజు ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు, డయాగ్నొస్టిక్ హబ్ వాహనం ఎప్పుడు వస్తుంది, రోగులకు ఫలితాలను ఎంత సమయంలో అంద జేస్తున్నారు ఇటువంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీహెచ్. సి డాక్టర్ షానవాజ్ ఖాన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- గత పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్నారు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్, సబ్బితం, రంగాపూర్ మరియు అందుగులపల్లి గ్రామాల్లో గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే . సిహెచ్ విజయరమణ రావు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాటకు కట్టుబడి, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని అన్నారు . కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 65 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రాష్ట్ర ర్యాంకులు సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థులకు అభినందన

**వేములవాడ (జనంసాక్షి):**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడ లోని మైనార్టీ మిగతా7లో

# దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి

## పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష..




**ముత్తారం ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష అన్నారు.గురువారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రజల మిగతా 2లో




# పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం..

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.,

**గంభీరావుపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్..**

గంభీరావుపేట, ఏప్రిల్ 24 (జనంసాక్షి): పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో మిగతా 2లో



## దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి

భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహశీల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో కోల్పోతున్న భూములను పరిశీలించి వాటి వివరాలను మంథని ఆర్డిఓ,ముత్తారం తహశీల్దార్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డిఓ సురేష్, ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ షఫీ,మండల అభివృద్ధి అధికారి సురేష్,ముత్తారం పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,మాజీ జడ్పిటిసిలు నాగినేని జగన్ మోహన్ రావు,చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ నాయకులు జంగ మోహన్ రెడ్డి, గాధం శ్రీనివాస్, అల్లం కుమారస్వామి,బాల్నెని బచ్చం రావు, సుధాటి సంపత్ రావు, తాటిపాముల శంకర్, దాసరి చంద్రమౌళి కొంకటి మల్లయ్య, మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు, అధికారులు ఏ ఓ అనూష, ఏ పి వో పద్మ, ఎంపీవో గోవర్ధన్, ఆర్ ఐ లు శ్రీధర్, రాజబాబు, ఏ ఈ వో లు, శ్రీలేఖ, హారిక, మనీషా, రైతులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన బార్ అసోసియేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

పహలామ్ లో అమాయక పర్యాటకులపై దిగిన ఉగ్రవాద దాడిని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నది. భుదవారంజమ్ము కశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్ సమీప బైసరణ్ మైదానంలో జరిగిన అమానుషమైన దాడిలో 28 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి పైగా గాయపడిన ఘటన మమ్మల్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. ఇది కేవలం వ్యక్తులపై దాడిగా కాకుండా మన దేశమంతటిపై జరిగిన దాడిగా మేము భావిస్తున్నాము.ఈ దుర్మార్గపు చర్య వెనుక ఉన్న కుట్రలను భగ్నం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.మృతుల కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతిని తెలుపుతూ, గాయపడిన వారికి త్వరితగతిన మెరుగైన వైద్యం అందించి పూర్తిగా కోలుకునేలా చూడాలని కోరుకుంటున్నాము.ఇటువంటి విషాద ఘటనలు దేశ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరచాలని, ఉగ్రవాదానికి కఠినంగా బదులు ఇవ్వాలని మేము విశ్వసిస్తున్నాము.భారతదేశ ప్రజలంతా ఒక్కటిగా నిలబడి శాంతి, భద్రత, సౌభ్రాతృత్వ విలువలను కాపాడాలని మేము పిలుపునిస్తున్నామని బార్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు.



## నేడే భూ భారతి ఆర్ ఆర్వో ఆర్ చట్టంపై అవగాహన

**ముస్తాబాద్ (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని రైతు వేదిక లో నేడు భూభారతి కొత్త ఆర్వో ఆర్ చట్టంపై( 2025)పై రాష్ట్ర ప్రభుత్వం అవగాహన సదస్సు నిర్వహిస్తుందని తాసిల్దార్ ఆర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ప్రజాప్రతినిధులు హాజరవుతారు ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులందరూ హాజరుకావాలని పత్రికా ప్రకటన ద్వారా తాసిల్దార్ ఆర్ సురేష్ తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

గాంధారి ఏ ప్రిల్ 24 (జనంసాక్షి)

ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ గురువారం గాంధారి మండల కేంద్రంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు సాయిబాబ, బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్, ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. హిందువుల పేర్లను, ఐడి కార్డులను చూసి తీవ్రంగా దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, హుస్సెన్, రమేశ్, సాయగౌడ్, రాజశేఖర్, సాయిలు తదితరులు ఉన్నారు.





## పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం..

పరిష్కారం అవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన, భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు.. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని వెల్లడించారు.భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చుని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతి, ఆర్ ఐ, లు ఏవోలు, రెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.



**ముస్తాబాద్ మండలం చిన్నచికోడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు బిజెపి సీనియర్ నాయకులు కరెడ్ మల్లారెడ్డి, విద్యార్థులకు టైబెల్ట్ స్కూలుకు అసెంబ్లీ స్పీకర్ అందించారు,ఈ కార్యక్రమంలో సునయన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్, పూర్ణశ్రీ డివిజనల్ ప్రెసిడెంట్ రాజి వైస్ ప్రెసిడెంట్, సుగంధం రెడ్డి,కోఆర్డినేటర్ వి జయ్,పల్లవి, సరయు, నిశాంత్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.**

## భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనం సాక్షి)

భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారంబిర్కూర్, నసురుల్లాబాద్ రైతు,వేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసినచో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చుని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చుని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు,



అనుమానాలు ఉంటే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు.సురుల్లబాద్ గ్రామ రైతు నగేష్ మాట్లాడుతూ ప్రజల వద్దకు అధికారులు రావడం ప్రజాపాలన ప్రభుత్వమని అన్నారు.రైతుల సమస్యలు భూ భారతి తో పరిష్కరించాలని తెలిపారు. గంగారం మాట్లాడుతూ ధరణీ వలన పరిష్కారం.కానీ సమస్యలు భూ భారతి చట్టం తో పరిష్కరించాలని కోరారు.నసురుల్లాబాద్ మండల ప్రత్యేక అధికారి దయానంద్ మాట్లాడుతూ, రైతుకు భూమి యొక్క రికార్డు లు బాగుంటే రైతు ధైర్యంగా ఉంటాడని తెలిపారు. ధరణీ వలన ఎన్నో కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

- సిపిఎం పార్టీ ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** జమ్మూకాశ్మీర్‌లో అమాయక ప్రజలు, పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం అత్యంత హేయమైన చర్య అని సిపిఎం పార్టీ ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నామన్నారు. ఈ మేరకు క్షతగాత్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని సిపిఎం పార్టీ ఆకాంక్షిస్తుందన్నారు. అత్యంత హేయమైన, హింసాత్మాకమైన ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని, అలాగే బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు. కాశ్మీర్‌లో అంతా బాగుంది శాంతిభద్రతలను భేషుగ్గా పునరుద్ధరించాం అంటూ చెప్పుకునే ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారం పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృథా చేయకుండా జమ్ముకాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# వడ్లను కాంటా చెయ్యరు కష్టాలు తీర్చరు


- ప్రభుత్వం తీరు మారేనా
- రైతన్న గోస ఎవరికి చెప్పాలి



**గాంధారి ఏప్రిల్ 24 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లుపేట గ్రామంలో 20 రోజులుగా వడ్లు కల్లాల వద్ద రైతులు పోయాగా ఇంతవరకు కాంటా చేయడానికి ఎవరు రావట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర రావుకు రైతులు ఫోన్‌చేయగా రైతుల కష్టాలు తెలుసుకోవడానికి స్వయంగా మాజీ జెడ్పిటిసి వడ్ల కల్లాల వద్దకు వెళ్లారు. 20 రోజులుగా ఎందుకు సింగిల్ విండో సిబ్బంది రావడంలేదని, రైతుల ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన సింగిల్ విండో సీఈవో ఫోన్‌చేసి వడ్లను తరలించడంలేదని ప్రశ్నించారు. అమాలీలు దొరకడం లేదని రెండు రోజుల్లో వడ్లను తరలించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరి దిగుబడి తక్కువ వచ్చింది. అంటే వచ్చిన వడ్లను కూడా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయడం లేదని రైతులు వివరించారు. గతంలో ఇటువంటి కష్టాలు తాము చూడలేదని వారు అన్నారు. వెంటనే అధికారులు వడ్లను తరలించడానికి తగిన ఏర్పాటు చేయాలని ఎండలు మండుతున్న తరుణంలో రైతులు వడ్లకోసం వెళ్లి వడదెబ్బతగిలే ప్రమాదం ఉంది. రైతులకష్టాలు తీర్చాల్సింది ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట సురేష్, ఆ గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షుడు హనుమన్లు, బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, రైతులు పొన్న గోవర్ధన్ గొండస్వామి, పల్వంచ చిన్న సాయిలు, దార పెద్ద గంగారం, లావణ్య, అనుషవ్వ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# వరి, జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.. సీఎం, మంత్రీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం





**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం చిన్న కొడప్గల్ సొసైటీ ఆధ్వర్యంలో వరి, జొన్న కొనుగోలు కేంద్రాలను చైర్మన్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ గంగాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జొన్న ధాన్యం ఎకరాకు 14 క్వింటాళ్లు కొనుగోలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తదనంతరం చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ప్రామాణాల ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించాలని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి హన్మండ్లు, ఏఈఓ రూప, సినియర్ నాయకులు మల్లప్ప పటేల్, మాజీ సర్పంచ్ విఠల్, నాయకులు రాంచందర్, సాయిలు, అశోక్, సాయిలు, తదితరులు ఉన్నారు.

# భూ భారతి (కొత్త ఆర్. ఓ. ఆర్ చట్టం-2025) పై అవగాహన సదస్సు

జమ్మికుంట, ఏప్రిల్ 24 (జనం సాక్షి): జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపాలిటీ ఆఫీసు నందు తేదీ. 25-4-2025 శుక్రవారం రోజున ఉదయం 10.30 గం.లకు రెవెన్యూ శాఖ తహసీల్దార్ జమ్మికుంట వారి అధ్వర్యములో భూ భారతి కొత్త ఆర్. ఓ. ఆర్ చట్టం 2025 పై అవగాహనా కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 1. భూభారతి కీలక అంశాలు,2. రికార్డులో తప్పుల సవరణ,3. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ - మ్యూటేషన్,4.సాధ బైనామల క్రమబద్ధికరణ, 5.కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, 6.అప్పీల్ వ్యవస్థ - రివిజన్ అధికారాలు, 7. గ్రామ రెవెన్యూ రికార్థుల అమలు,8.రికార్డుల నకలు పొందే విధానముల పై అవగాహన కల్పిస్తారన్నారు. కావున సమస్త జమ్మికుంట మండల రైతులు, రైతు సంఘాలు, ఎన్జీవోలు, ప్రజా ప్రతినిధులు సకాలములో హాజరుకాగలరన్నారు.ఇట్టి సమాచారాన్ని తోటి రైతులకు కూడా తెలుపాలని కోరుతున్నామన్నారు.

# జపాన్ పర్యటన

**తెలంగాణకు గేమ్ ఛేంజర్! ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తమ తెలంగాణ రైజింగ్ బృందం జపాన్ పర్యటన తెలంగాణకు గేమ్ ఛేంజర్ లాంటిదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. తాము రూ. 12,062 కోట్ల పెట్టుబడులను సాధించామని తద్వారా తెలంగాణలోని నిరుద్యోగ యువతకు 30,000 వేలకు పైగా ఉద్యోగాలకు తలుపులు తెరిచామని స్పష్టం చేశారు. ఎన్టిటి డేటాతో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ల నుండి మారుబేనితో నెక్స్ట్-జెన్ ఇండస్ట్రియల్ పార్క్ వరకు, తెలంగాణపై ప్రపంచ విశ్వాసం గతంలో కంటే బలంగా ఉందన్నారు. ఇది ప్రారంభం మాత్రమే అని, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న, పెట్టుబడికి అనుకూలమైన తెలంగాణ రాష్ట్రం వైపు ప్రపంచ దేశాలను ఆకర్షించే తమ ప్రయాణం బాగా జరుగుతున్నదని స్పష్టం చేశారు.

# ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి : సీఐ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనం సాక్షి):** కామారెడ్డి గడిరోడ్డులో నివాసం ఉంటున్న చించేలి సాయ గౌడ్, వయసు 45 లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు అయితే ఈ వ్యక్తి ఈనెల 19 న ఉదయం 10 గంటలకు ఇంటిలో నుండి బయటకు వెళ్లి, తిరిగి ఇప్పటివరకు ఇంటికి రాలేదని, అతని గురించి చుట్టుపక్కల వెతికినా కూడా ఆచూకీ లభించలేదని, అతని భార్య స్వరూప ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. ఇదివరకు కూడా ఇంట్లో నుండి నాలుగుసార్లు చెప్పకుండా బయటకు వెళ్లి, వారం 10 రోజుల తర్వాత వచ్చినట్లుగా తెలిపింది. ఇతని ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వవచ్చని కామారెడ్డి సీఐ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సిఐ కామారెడ్డి టౌన్ 8712686145 ,8712666242 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు.

# ఇందిరమ్మ ఇళ్ల పునః పరిశీలన చేసిన ఎంపీడీవో




**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం ఇన్చార్జి ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పునః పరిశీలన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నిర్మించుకోవాలనుకునే ఇంటి కాలి ప్రదేశాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కొలతలను లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, సొసైటి వైస్ చైర్మన్ గంగాగౌడ్, నాయకులు చందర్, శంకర్, ఇందిరమ్మ ఇండ్లకమిటీ సభ్యులు, లబ్ధి దారులు, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు నిధులు మంజూరు పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు



**రుద్రంగి ఏప్రిల్ 24 (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య విలేకరులతో మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎం. ఆర్సి భవన నిర్మాణానికి నిధులు తక్కువ పడడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి 7 లక్షల 90 వేల రూపాయల ప్రొసీడింగ్ ఇవ్వడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆయన సొంత గ్రామమైన రుద్రంగి గ్రామాన్ని తక్కువ కాలంలోనే అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ గ్రామ ప్రజలందరి అభిమానాన్ని చూరగొంటున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు,అన్ని వర్గాల నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారనీ అన్నారు.

# కరెంట్ షాక్‌తో గొర్రె మృతి



**మంథని, (జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం నాగారం గ్రామంలోని బూస మహేందర్ తండ్రి మల్లయ్యకు చెందిన గొర్రె ప్రమాదవశాత్తు గురువారం నాగారం కరెంట్ షాక్‌తో మృతి చెందింది. దీని విలువ రూ.13,000 ఉంటుందని, ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితు డు బూస మహేందర్ ఈ సందర్భంగా కోరారు.

# శ్రీ భాషిత పాఠశాలలో స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు వేడుకలు



**ఆర్మూర్, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎం ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన వేడుకకు బైంసా వేదం స్కూల్ చైర్మన్ సత్యపు శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ అనేది విద్యార్థి దశలో ఒక చిరు జ్ఞాపకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్,అసిస్టెంట్ ప్రిన్సిపల్ కోర్ కమిటీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**చిగురుమామిడి, ఏప్రిల్ 24(జనంసాక్షి):** చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మీనుగుల ప్రమీల (అంగన్ వాడి ఆయా) అనారోగ్యం కారణాల వల్ల కొన్ని రోజుల క్రితం మరణించగా ప్రమీల కుటుంబాన్ని పరామర్శించిన ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీలత ఐసిడిఎస్ తరపున పదివేల రూపాయలు అందించారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి టీచర్లు మరియు ఆయాలు వారి తరపున 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూప ర్ వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ సంపూర్ణ, ఇందిరా, అయాలు పద్మ, కనకవ్వలు పాల్గొన్నారు.

# పూటకో పార్టీ మారే వాళ్ళ ఎమ్మెల్యేను విమర్శించేది

## మీడియా సమావేశంలో నియోజకవర్గ బిజెపి నాయకులు



**ఆర్మూర్, ఏప్రిల్ 24 (జనంసాక్షి):**
పూటకో పార్టీ మార్చే నాయకులను పార్టీ ఏదైనా ఎన్నిసార్లు ఎన్నికలు జరిగినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వార్డు సభ్యుడిగా కూడా గెలవని వినయ్ రెడ్డి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు,పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,బిజెపి మండల అధ్యక్షుడు వినోద్,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్,బీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు దేగాం యాదగిరి,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గుర్రం లక్ష్మి లు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల,ఐలాపూర్ హాస్టల్ కు 51 కోట్ల నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. వినయ్ రెడ్డి అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పనిచేసిన సీనియర్ నాయకులు వినయ్ రెడ్డి పక్కన లేరన్నారు. ఆస్తులను కాపాడుకోవడానికే పార్టీలు మారుతూ వినయ్ రెడ్డి పక్కన చేరనన్నారు.మూడు పార్టీలు మారిన వినయ్ రెడ్డి చివరికి ఎంఐఎం పార్టీ దిక్కు అవుతుందని ఎద్దేవా చేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రైతుకు కాకుండా కళ్ళు దుకాణాలు నడిపే వ్యక్తికి అప్ప చెప్పారని విమర్శించారు.నియోజకవర్గంలోని ప్రతి కార్యాలయంలో వినయ్ రెడ్డి అనుచరులే ఏజెంట్లుగా వ్యవహరిస్తూ డబ్బులు దండుకుంటున్నారన్నారు.కాంగ్రెస్ నాయకుల చీకటి వ్యవహారాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తామన్నారు.మరోసారి ఎమ్మెల్యేను విమర్శిస్తే తగిన గుణపాఠం నేర్పిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, నాయకులు మహేష్, గిరీష్, సురా శ్రీకాంత్, తిరుపతి నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్తున్న జడ్జి కి వీడ్కోలు పలికిన న్యాయవాదులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కోర్ట్ లో అదనపు జిల్లా న్యాయమూర్తి గా విధులు నిర్వహిస్తున్న లాల్ సింగ్ శ్రీనివాస్ కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు.లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ బదిలీపై మంచిర్యాల్ జిల్లాకు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా న్యాయమూర్తి వి ఆర్ ఆర్ వరప్రసాద్ గారు,డిఎల్ఎస్ఎ చైర్మన్ నాగరాణి, సీనియర్ సివిల్ జడ్జి సుమలత, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, మరియు అధ్యక్షులు నంద రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మురళి,జాయింట్ సెక్రటరీ మోహన్, కోశాధికారి వేణుప్రసాద్, లైబ్రరీ సెక్రటరీ రజనీకాంత్, ఎక్స్యూటివ్ మెంబర్లు,సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం

- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- ఓదెల మండలంలోని భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఓదెల,ఏప్రిల్ 24(జనంసాక్షి) :**
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య ,తహసిల్దార్ సునీత, రైతులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేహాల్గాం మృతులకు పెద్దపల్లిలో జర్నలిస్టులు నివాళులు..

**పెద్దపల్లి ఏప్రిల్ 24(జనం సాక్షి)**
కాశ్మీర్లోని పెహల్గం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద క్యాండిల్ లో వెలిగించి మౌనం పాటించారు. పేహాల్గాం లో టెర్రర్ ఎటాక్ ను ఖండిస్తూ పెద్దపల్లి కమాన్ చౌరస్తా వద్ద క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు బెజ్జంకి నరేష్, కాల్వ రమేష్, అంకరి ప్రకాశ్, గుడ్ల శ్రీనివాస్, వీరమల్ల విద్యా సాగర్, పంది కుమార్, ఏర్రోజు వేణుగోపాల్, తంగళ్ళ పల్లి మధు, తిర్రి తిరుపతి, తిర్రి సుధాకర్, మొలుగురీ సాగర్, ఆర్కుటీ మల్లేష్. బొల్లాం వేణు, పేర్క నీరజ్, పోగుల విజయ్ తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గురువారం సంతలో మజ్జిగ పంపిణీ

**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**



శ్రీ సత్యసాయి బాబా ఆరాధన దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక సంతలో కాలని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కూరగాయలు విక్రయించే వ్యాపారస్తులకు కూరగాయలు కొనుగోలు చేసే కస్టమర్లకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ మజ్జిగ దాతగా బంగారి సరితశివ దంపతులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అనంతుల రాజు హేమలత, మంజుల, పైడ సతీష్, సంకిస సతీష్ కుమార్, సత్యసాయి సేవా సమితి సభ్యులు అత్తులూరి సుబ్బారావు, ఇందిరాకుమారి, మల్లయ్య, లక్ష్మీనారాయణ, కిష్టయ్య, అభిరాము, మంజుల, వజ్రమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల జాతర



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో బీరప్ప పండుగ ఉత్సవాలు గత రెండు రోజుల క్రింద అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం గొల్ల కురుమ కుటుంబ సభ్యులు, మహిళలు పోచమ్మ కు బోనాలతో జాతరగా వెళ్లి పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గొల్ల కురుమల కులబాంధవులు పాల్గొన్నారు.

## స్టోర్స్‌లో భారీ యంత్రాల విడి భాగాలను తగినన్ని ఉంచుకోవాలి

### కార్పోరేట్ స్టోర్స్ జీఎం పీ. ఎలీషా

**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**



సింగరేణి ఆర్.జి-3 ఏరియా స్టోర్స్‌లో భారీ యంత్రాల, వివిధ విభాగాలకు సంబంధించిన విడిభాగాలను తగినన్ని ఉంచుకోవాలని కార్పోరేట్ స్టోర్స్ జీఎం పీ. ఏలీషా అధికారులకు సూచించారు. గురువారం ఆయన ఓసీపీ-1, ఓసీపీ-2 ప్రాజెక్టు, వివిధ విభాగాల్లో పర్యటించి అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఆర్జీ-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా ముందుగా ఆర్జీ-3 ఏరియా ఇంచార్జ్ జీఎం సి.హెచ్.వెంకట రమణ, ఇతర అధికారులు ఆయనను శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఆనంతరం వారు సంబధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్‌లలో యంత్రాల విడిభాగాల ప్రక్రియ విధానం, మెటీరియల్ అప్ కీపింగ్ సంబధించిన విషయాలపై చర్చించారు. ఆనంతరం పిట్ స్టోర్స్‌ను తనిఖీ చేశారు. స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంట్రీ తగించాలని, అవసరమైన పని ముట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సీహెచ్‌పీ డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ భాస్కర్, చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో చనిపోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలి

◆ కోవ్వత్తుల ర్యాలీలో పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**మంథని,(జనంసాక్షి) :** జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలోని పెహల్గం పర్యాటక ప్రాంతానికి వచ్చిన టూరిస్టులపై జరిపిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జిహాధిలా ఉగ్రదాడిలో చనిపోయిన హింధు పర్యాటకుల ఆత్మ శాంతి చేకూరలని రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోడి సౌదీ అరేబియా ప్రభుత్వంతో రక్షణ ఒప్పందహాలు కుదుర్చుకుంటున్న సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు భారత్ లో పర్యటన చేస్తున్న సమయంలో పాకిస్థాన్ ఓర్వలేనితనంతో భారత సైనికుల వేషంలో ఉగ్రవాదులని పంపించి పర్యాటక ప్రాంతానికి వచ్చిన పర్యటకులపై మత వివక్షత చూపుతూ ముస్లిమేతరులైన ప్రతి ఒక్క పర్యటకుణ్ణి అత్యంత క్రూరంగా, చిన్న పిల్లలని కూడ చూడకుండా 28 మందిని కాల్చి హతమార్చారని అవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిని భారత ప్రభుత్వం గతంలో జరిగిన పులవమ గటనకు ఎ విధంగా అయితే సర్జికల్ స్ట్రైక్ జరిపి 300 మంది కిపైగా ఉగ్రవాదులని హతమార్చిందో ధానికి రెట్టింపు దాడి చేస్తూ ఉగ్రవాదుల మూలాలను సైతం నాశనం చేస్తూ కూకటి వేళ్ళతో సహ కూల్చి వేస్తుందనడంలో భారత సైన్యంపై నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ, మంథని, రామగిరి మండల అధ్యక్షులు సబ్బని సంతోష్, విరబోయిన రాజేందర్, కొంద్రు లక్ష్మణ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిది పోతవేన క్రాంతి కుమార్, కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,కమాన్పూర్ మండల ఇంచార్జీ చిలువేరి



సతీష్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ తొట్ల రాజు ,సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, నారామల్లా కృష్ణ, గుమ్మడి శ్రీనివాస్, ఆర్ల ఓదెలు మండల ఉపాధ్యక్షుడు రేపాక శంకర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు సమాల అశోక్ ,ఎడ్లా సాగర్,పట్టణ ఉపాధ్యక్షుడు అరుణ్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బోషెల్లీ మౌనిక,హర్ష వర్దన్, ఓడ్నాల శ్రీనివాస్,వేల్పుల సత్యం, ఈసంపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 16 మంది ఎంపిక



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం గుండారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో 16మంది విద్యార్థులు ఉద్యోగానికి ఎంపికయ్యారు. కంపెనీ ప్రతినిధులు విద్యార్థుల కు 6 రౌండ్లలో పలు అంశాలపై పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉద్యోగానికి ఎంపిక చేశారు. ఎంపికపై వారికి నెలకు రూ.15వేల వేతనంతో పాటు వసతి, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీసెస్‌లో డిగ్రీ చదివే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ తెలిపారు. విద్యార్థులు లెర్నింగ్ అండ్ ఎర్నింగ్ పద్ధతిలో చదువుతూ తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలువాలని జాబ్ మేళా నిర్వహించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ కళాశాల నుంచి ప్రముఖ ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు సాధించడం విశేషమని చెప్పారు. గుండారం కళాశాలలో ప్రవేశాలు తీసుకున్న విద్యార్థులకు ఉత్తమ భోధనతో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కంపెనీ ప్రతినిధి సుబ్రహ్మణ్యంతో కలిసి విద్యార్థులకు ఉద్యోగ ఆఫర్ లెటర్స్ అందజేశారు.

## ఘనంగా బీరన్న విగ్రహ ప్రతిష్ఠాపన



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో బీరన్న ఆలయంలో వీరన్న విగ్రహంతో పాటు అక్క మహంకాళి, భైరవ విగ్రహాలను గురువారం వేదంపండితుల మంత్రో చరణాల మధ్య ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో అత్యధిక సంఖ్యలో భక్తజనులు హాజరైనారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సివైటిబి స్కిన్ పరీక్షలు నిర్వహించారు



**ముస్తాబాద్ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు (లేటెంట్‌టిబి) సి.వై టిబి స్కిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా ముందస్తుగానే క్షయ వ్యాధి నిర్ధారణ జరుగుతుంది, ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా 3 నెలలు పాటు టిబి ప్రివెంట్ థెరఫీ మందులు ఇస్తామన్నారు, ఈ పరీక్ష ప్రతి రోజు చేస్తామన్నారు, కావున టీబీ అనుమానితులు ఈ పరీక్ష సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వైద్యధికారి డా. గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ కె.నాగరాజు, టిబి సూపర్వైజర్ ప్రసాద్, హెచిఓ యాదగిరి,ల్యాబ్ టెక్నిషియన్ ప్రవీణ్,ఆశాలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డిఆర్డిఓ రఘువరన్



**కథలాపూర్, ఏప్రిల్ 24,(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని తక్కలపల్లి బొమ్మేన,దూలూరు, తండ్రియల,గ్రామాలలోని వరి ధాన్యము కొనుగోలు కేంద్రములను డి.ఆర్డి.ఓ. రఘువరన్,విజిట్ చేయడం జరిగింది. కొనుగోలు వేగవంతం చేయుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది పుస్తక నిర్వహణ ట్యాబ్ డాటా ఎంట్రీ రవాణా మొదలైన అంశములు పరిశీలించరు. డిఆర్డిఓ వెంట ఏ.పీ.ఎం. నరహరి, సీసీలు రాజేందర్, విజయ నిర్మల,రైతులు మహిళలు కమిటీ మెంబర్లు ప్రజలు పాల్గొనడంజరిగింది.

## జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

◆ 28 మంది పర్యాటకుల మృతి అత్యంత బాధాకరం ◆ దుద్దిళ్ల శ్రీను బాబు




**మంథని, (జనంసాక్షి) :** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌరస్తాలో వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వైఫల్యంగానే పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్మూకాశ్మీరు పై విరుచుకుపడి అమాయకులైన యాత్రికులను కాల్చి చంపడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అలాంటివి పునరాకృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చర్యకు పాల్పడిన పాకిస్తాన్ ఉగ్రవాద ముఖాలను తరిమి కొట్టాలని అన్నారు. దేశ భద్రతను కాపాడాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, తమ పార్టీని బలోపేతం చేసుకోవడానికి మాత్రమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో అమరులైన పౌరులకు నివాళులు అర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రవాద దాడిలో తెలంగాణ వాసి, ఐబీ అధికారిమనీష్ రంజన్, మృతి చెందిన 28 మంది పట్ల శ్రీను బాబు విచారం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, పట్టణ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## రామయ్య పల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారీ ర్యాలీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్య పల్లి గ్రామంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, రామయ్య పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దామని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపర్చే విధంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడారని మంథని బ్లాక్ అధ్యకులు తొట్ల తిరుపతి యాదవ్ మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాజమల్లు యాదవ్,యూత్ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు మోత్కూర్ అవినాష్ గౌడ్,మాజీ సర్పంచ్ రామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ గట రమణ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవునూరీ రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,గౌర్రె నరేష్ యాదవ్, పుల్లల కొమురయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్,ఆరెల్లి మహేందర్ గౌడ్,దేవునూరి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయం
- గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం మండలంలోని కాట్నపల్లి, పూసాల, శాస్త్రి నగర్‌లో ప్రాథమిక పరపతి సహకార సంఘం సుల్తానాబాద్, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతు సంక్షేమమధ్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీ ఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రానున్న రోజులలో సన్న వడ్లకు బోనస్ ఇచ్చి తీరుతామని విజయ రమణారావు హామీ ఇచ్చారు. ఇప్పటికే పెద్ద పెల్లిని యోజకవర్గంలో వెయ్యి కోట్ల నిధులతో అన్ని రంగా ల్లో అభివృద్ధి చేశానని, సీఎం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేం ద్రాలలోనే విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు దళారులను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఏడిసిసి జిల్లా డైరెక్టర్ శ్రీ గిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రీమహేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఉస్తెం గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అమిరిశెట్టి రాజలింగం, బీసీ సెల్ అధ్యక్షులు తోర్రి కొండ ప్రభాకర్, పొన్నం చంద్రయ్య గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సంఘ సీఈవో బూర్ల సంతోష్ తో పాటు సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపై టిబి స్కిన్ పరీక్షలు నిర్వహించారు



**ముస్తాబాద్ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు (లేటెంట్ టిబి) సి.వై టిబి స్కిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా ముందస్తుగానే క్షయ వ్యాధి నిర్ధారణ జరుగుతుంది, ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా 3 నెలలు పాటు టిబి ప్రివెంట్ థెరఫీ మందులు ఇస్తామన్నారు, ఈ పరీక్ష ప్రతి రోజు చేస్తామన్నారు, కావున టీబీ అనుమానితులు ఈ పరీక్ష సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వైద్యాధికారి డా. గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ కె.నాగరాజు, టిబి సూపర్వైజర్ ప్రసాద్, హెచిఒ యాదగిరి,ల్యాబ్ టెక్నిషియన్ ప్రవీణ్, ఆశాలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల నిరసన



**రామగుండం, (జనంసాక్షి):** అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామాన్ని. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయటాన్ని నిరసిస్తూ. గురువారం లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ ఉపాధి హామీ కూలీలు నిరసన వ్యక్తం చేసారు. రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేస్తే గ్రామస్తులంతా ఉపాధహామీ పతకాన్ని కోల్పోతామని. ఇప్పటికైనా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింఘ్ ప్రత్యేక చొరవ తీసుకొని. లింగాపూర్ గ్రామ విలీన ప్రక్రియను అడ్డుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అర్శనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్. మాజీ ఎంపిటీసీ ఇరికిల్ల పద్మ శంకరయ్య. నిమ్మరాజుల రవీ తదితరులు పాల్గొన్నారు.

## కవిత్వం సామాజిక బాధ్యతు తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనంసాక్షి):** కవిత్వం సామాజిక బాధ్యతని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు.కవిత్వం సామాజిక బాధ్యతని కవులు ఎంతో బాధ్యతతో రచనలు చేయాలని జనం బాధలకు తమ అక్షరాల్లో పరిష్కారం మార్గం చూపాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు.గురువారం కామారెడ్డి లోని సీనియర్ సిటిజన్స్ ఫోరం లో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.నేడు సమాజంలో అసమానతలు రుగ్మతలు పెరిగిపోతున్నాయని, వీటికి కళాలు అక్షరాల ద్వారా తమ రచనల ద్వారా పరిష్కారం చూపాలని, సమాజంలోని చెడును తొలగించే విధంగా రచనలు ఉండాలని తెలంగాణ నేలపై ఎక్కడ తవ్వినా కవిత్వపు ఊటలు ఉంటాయని ఏ నేలపై అయితే కవులు సమృద్ధిగా ఉంటారో ఆ నేలపై బతుకు కావ్యాలు అల్లబడతాయని కవిత్వం అంటే కథన రంగానా కదిలే కరవాలమని తెలంగాణ కవులు రచయితలు రచనల ద్వారా వెలుగు బాటలు చూపాలని కవులు అక్షరసాయిుడు ఇలా ఉండి సూక్ష్మ దూర దృష్టితో రచనలు చేయాలని, కవులు కవిత్వంతో నిత్య సాధన చేసి సమాజానికి మేటి రచనలను అందించాలని, అడుగడుగునా జరుగుతున్న అన్యాయాలను దోపిడీలను తమ రచనల్లో విప్పి చెప్పాలన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు ఎనిశెట్టి గంగా ప్రసాద్, కాసర్ల రామచంద్రం, వైద్య శేషరావు, నాగభూషణం, కాశ నరసయ్య, తిరుపతిరావు, పాల్గొన్నారు.

## ఓడేడ్‌లో ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం



**ముత్తారం, ఏప్రిల్ 24(జనంసాక్షి) :**ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో ప్రమాదవశాత్తూ పశుగ్రాసం దగ్ధం అయ్యింది. గురువారం రోజున మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా పంట కోసిన పొలాలలో మంటలు చెలరేగడంతో గమనించిన రైతులు మంటలు ఆర్పా దానికి ప్రయత్నించిన అవి అదుపులోకి రావపోవడంతో ఫైరింజన్ కు సమాచారం ఇవ్వడంతో వచ్చిన ఫైర్ ఇంజ సంఘటన స్థలానికి వెళ్లకపోవడంతో ఫైర్ సిబ్బంది, రైతులు చెట్ల కొమ్మలతో మంటలను అదుపుచేశారు. ఈ సంఘటనలో సుమారు 20 ఎకరాల పశుగ్రాసం దగ్ధం అయ్యినట్లు రైతులు తెలిపారు.

## కాశ్మీర్‌లో పర్యాటకులను కిరాతకంగా చంపిన

- పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలి
- ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్



**గోదావరిఖని, (జనంసాక్షి):** కాశ్మీర్‌లోని పహల్గాంలో మారుపోలీసు వేషంలో వచ్చి వివక్షణ రహితంగా పర్యాటకుల పై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని గురువారం ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఆర్గనైజేషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు షేక్ హాజీ అలీ వర్కింగ్ ప్రెసిడెంట్, మీర్‌జాకీర్ అలీ, షేక్ హుస్సేన్ బాజీ మాట్లాడుతూ భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమీషా రాజీనామా చేయాలని, ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు 50 లక్షలు నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాశ్మీర్లో పర్యాటకులను కిరాతకంగా చంపిన జిహాద్ పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి అంతమొందించాలన్నారు. ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరి చేయాలని, వాణిజ్య వ్యాపార పర్యటక రంగాలపై ఆంక్షలు విధించాలని వారు తెలిపారు.ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉద్దేశం అని, ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, దేశవ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, జానీ, మునవర్, షఫీ ఆటో, మోయిన్, సమీర్ సోహెల్, షానవాజ్, అఫ్జల్, తాజ్, సయ్యద్ గౌస్ పాషా, అన్వర్, బుర్హాన్, అంకుష్, నిజాం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పహల్గం ఉగ్రముక్కుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ

**కథలాపూర్,ఏప్రిల్24,(జనంసాక్షి):**కథలాపూర్ మండల కేంద్రంలోని భాజపా ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహల్గంలో ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో ఉగ్రమూఖల దాడిలో అసువులు బాసిన పర్యాటకులకు అశ్రునివాళి అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందువులారా మేల్కోండి, ఉగ్రవాదం నశిం చాలి, పాకిస్థాన్ కుక్కలారా ఖబర్దార్ ఖబర్దార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది ముఖ్యంగా హిదువులను గుర్తించి మరి దాడి చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారు తి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్, గడ్డం జీవన్ రెడ్డి,దండిక లింగం,శ్రీహరి,విష్ణు, మల్లేష్, గంగమల్లయ్య, చారి, గంగాధర్, ,ప్రశాంత్,శేఖర్,కార్తీక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓడేడ్‌లో ప్రమాదవశాత్తు పశు గ్రాసం దగ్ధం



ముత్తారం, ఏప్రిల్ 24(జనంసాక్షి)ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో ప్రమాదవశాత్తూ పశుగ్రాసం దగ్ధం అయ్యింది. గురువారం రోజున మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా పంట కోసిన పొలాలలో మంటలు చెలరేగడంతో గమనించిన రైతులు మంటలు ఆర్పాదానికి ప్రయత్నించిన అవి అదుపులోకి రావపోవడంతో ఫైరింజన్ కు సమాచారం ఇవ్వడంతో వచ్చిన ఫైర్ ఇంజ సంఘటన స్థలానికి వెళ్లకపోవడంతో ఫైర్ సిబ్బంది, రైతులు చెట్ల కొమ్మలతో మంటలను అదుపుచేశారు. ఈ సంఘటనలో సుమారు 20 ఎకరాల పశుగ్రాసం దగ్ధం అయ్యినట్లు రైతులు తెలిపారు.

## టిపిసిసి అబ్జర్వర్లుగా అంతటి అన్నయ్య గౌడ్ వరప్రసాద్




**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి)** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు అంతటి అన్నయ్య గౌడ్ ఉట్ల వరప్రసాద్ టి పి సి సి అబ్జర్వర్లుగా నియామకం అయ్యారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు అంతటి అన్నయ్య గౌడ్ నియామకం కాగా మెదక్ జిల్లాకు ఉట్ల వరప్రసాద్ ను నియమించారు. వీరిద్దరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో జాతీయ పతాకంతో కొవ్వొత్తులతో ర్యాలీ



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో,నిన్న కాశ్మీర్ లోనీ పహల్గాంలో జరిగిన హింసాత్మకమైన సంఘటనకు నిరసనగా ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం, జాతీయ పతాకంతో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీలో బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదయ్య గౌడ్ మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు తరువాత శాంతి భద్రతలతో అభివృద్ధి పథంలో వెళుతున్న రాష్ట్రంలో అలజడి రేపడానికి కేవలం హిందువులు అనే కారణం చేత కొంతమంది మతోన్మాద టెర్రరిస్టులు కాశ్మీర్లో హిందువులను క్షుణ్ణంగా తనకి చేసి మరీ కాల్చి చంపడం జరిగింది,ఈ హింసాత్మకమైన సంఘటనలో బలయిన హిందువుల ఆత్మ శాంతి కోరుతూ సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు జాతీయ పతాకంతో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పదాధికారులు,వివిధ మోర్చాల పదాధికారులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రంజన్ లు బహుకరణ



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనం సాక్షి) :** సుల్తానాబాద్ శివాలయం పూజారి మహేష్ రజిత వివాహ వార్షికోత్సవ సందర్భంగా సుల్తానాబాద్ పట్టణములోని మానసిక వికలాంగుల పునరావాసకేంద్రంలో ఉన్న పిల్లలకు వేసవి కాలం సందర్భంగా రంజన్ లు ఇవ్వటం జరిగింది .దాతలు పల్లా అన్నపూర్ణ భగవాన్, ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎండాకాలంలో చల్లటి నీరు అందించడం చాలా పుణ్యం అని మానసిక వికలాంగుల పునరావాసకేంద్రంలో పిల్లలకు చల్లటి నీరు లేక ఇబ్బంది పడుతున్నారని తెలియడంతో రంజన్ లను పల్లా వేణుమాధవ్ సహకారంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం డైరెక్టర్ దూడం లింగమూర్తి,సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, దేశెట్టి రమేష్,ఆరేపల్లిమనీ తదితరులు పాల్గొన్నారు.

## నేడుశ్రీవాణి డిగ్రీ కళాశాలలోమెగా జాబ్ మేళా



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల (శివాలయం టెంపుల్ దగ్గర) శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించ బడుతుంది. ఈ జాబ్ నెలలో ఫ్లిప్కార్ట్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హెటిరో లాంటి ఏడు మల్టీ నేషనల్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయి. ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ జాబ్ మేళాలో పాల్గొనే విద్యార్థులు రెజ్యూమ్, సంబంధిత క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రాగలరు. ఈ అవకాశానికి సద్వినియోగపరచుకుంటారని కోరుచున్నాము. వివరాలకై సంప్రదించగలరు శివ 7893186719, పవిత్ర 7893082090.



## జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ - న్యాయవాదులు బ్లాక్ రిబ్బన్ ధరించి విధులను బహిష్కరించారు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** కాశ్మీర్ లోని పహాల్గాం దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య ఆధ్వర్యంలోని న్యాయవాదులు సుల్తానాబాద్ న్యాయస్థాన ఆవరణలో మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం, దాడిలో భాగస్వాములైన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని భద్రతా సంస్థలను డిమాండ్ చేశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించిందని వారు పేర్కొన్నారు. బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాదులు భూసారపు బాలకిషన్,ప్రసాద్,ఆలూరి శ్రీనివాసరావు తమ ప్రసంగంలో మాట్లాడుతూ, ఇలాంటి హీనమైన చర్యలు దేశ సమగ్రతను దెబ్బతీయలేవు. దేశ భద్రతకు మద్దతుగా ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందిఅని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పబ్బతి లక్ష్మీకాంత్ రెడ్డి,ఆవునూరి సత్యనారాయణ,దూడం ఆంజనేయులు,వడ్లకొండ రవికిరణ్,వొడ్నాల రవీందర్,చీకటి సంతోష్, జోగుల రమేష్,పెగడ శ్యామ్,పడాల అంజయ్య, ఆవుల శివకృష్ణ,గుడ్ల వెంకటేష్,చిలుక ఆనంద్,అంబాల రాజు,దొడ్డిపల్లి సూర్యనారాయణ,వంగల యుగేందర్ రెడ్డి,కాదాసీ సంజీవ్ పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. దేశంలోని ప్రతి పౌరుడు శాంతియుతంగా జీవించేందుకు హక్కు కలిగి ఉంటారని, అలాంటి హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

## దేవాలయానికి బీరువా వితరణ



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని గుడి మిట్టపల్లి లో అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వాసవి క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బీరువాను అందించారు. ఆలయంలో దేవుడికి నిత్య పూజ సామాగ్రి భద్రపరిచేందుకు ఎలాంటి భద్రత లేకపోవడంతో వాసవి క్లబ్ సభ్యులు బీరువాను అందించడం శుభ పరిణామం అని పురోహితులు అశోక్ అన్నారు. దైవ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆయురారోగ్యములు, స్వామివారి కృపా కటాక్షములు కలుగుగాక అని అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లోవాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామిడి రవీందర్, కోశాధికారి అనుగం వంశీకృష్ణ, తొడుపునూరి రాజేంద్రప్రసాద్,రమేష్ ,కొమురవెల్లి అంజన్న,శివనాత్రి ప్రసాద్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

**పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఈనెల 25, 28 తేదీలలో పరిశీలన చేయనున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. దరఖాస్తు సమయంలో వారు సూచించిన బ్యాంకుల వారిగా ఆయా బ్యాంక్ శాఖలకు సంబంధించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించనున్నట్లు తెలిపారు. 25 శుక్రవారం రోజున ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, యాక్సిస్, కేడీసీసీ, తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ బ్యాంకులకు చెందిన దరఖాస్తులను పరిశీలించనున్నారు. 28 సోమవారం రోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన దరఖాస్తులను పరిశీలిస్తారు. దరఖాస్తు పరిశీలనకు వచ్చేవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్,పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, మొదలైనవి తీసుకొని సకాలంలో దరఖాస్తుల పరిశీలనకు హాజరుకావాలని సూచించారు.



## నల్లబ్యాడ్జీలతో బీజేపీ నిరసన..

**గోదావరిఖని, జనంసాక్షి :** జమ్మూ అండ్ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గామ్ పర్యాటక ప్రాంతంలో అమాయక హిందూ పర్యాటకులను పాకిస్తాన్‌కు చెందిన తీవ్రవాదులు పాశవీకంగా దాడిచేసి హతమార్చడాన్ని నిరసిస్తూ తిలక్‌నగర్ మండలంలోని రమేష్‌నగర్ ప్రధాన కూడలిలో భారతీయ జనతా పార్టీ నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం తెలిపారు. గురువారం నిరసన తెలిపిన నాయకులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అల్లర్లతో అట్టుడికిన కాశ్మీర్‌ను బీజేపీ హయాంలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలవల్ల ప్రశాంత వాతావరణం ఏర్పడిందన్నారు. పర్యాటకులకు అనువైన ప్రదేశంగా చేశారన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సమావేశామై పాకిస్తాన్‌పై దౌత్యపరమైన అంశాలను నిలిపివేయడం, అలాగే దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై చర్యలకై ఆర్మీ బలగాలతో గాలింపు చెప్పట్టడం బీజేపీ ప్రభుత్వానికి వున్న నిబద్ధత అన్నారు. ఈ ఘటనతో ఉలిక్కిపడ్డ యావత్ హిందూ సమాజం సంఘటితం కావాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోమల్ల మహేష్, కొండపర్తి సంజీవ్, ఐత పవన్, మచ్చ విశ్వాస్, కన్నూరి భాస్కర్, బొడ్డుపల్లి రంజిత్, రాకేష్, వంశీ, ఆడెపు కార్తీక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి..

**- వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా..**

**గోదావరిఖని, జనంసాక్షి :** పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓకన్నేసి ఉంచాలని, పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని..లేకుంటే ప్రమాదాల బారినపడే అవకాశం ఉందని,ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సూచించారు. పాఠశాలలకు వేసవి సెలవుల సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం ఆధ్వర్యంలో విద్యార్థని,విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడారు. పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించవద్దని,అవసరమైతే ఈత నేర్పించాలని అనుకుంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లాలని సూచించారు. మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వద్దన్నారు. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని తెలిపారు. మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్, లింక్‌లు ఓపెన్‌చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించవద్దని,ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతి నివ్వాల న్నారు. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడాలని, వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలన్నారు. సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలన్నారు. జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతా యన్నారు. ఈ సమావేశంలో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు..

- ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు వ్యర్థాలను తరలించాలి..
- రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణశ్రీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేస్తున్న సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు తాము సేకరించిన మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా రామగుండం నగర పరిధిలోని మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్ (ఎఫ్ఎస్‌టిపి)కు తరలించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణశ్రీ కోరారు. జిల్లా లోని సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే అన్ని వాహనాలు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో తమ వివరాలు నమోదు చేసుకొని అనుమతి పొందాలని అన్నారు.నగర పాలక సంస్థ అనుమతి పొందకుండా పని చేస్తున్న సెప్టిక్ టాంక్ వాహనాలకు, మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేస్తున్న వాహనాలకు జరిమానా విధించి వాహనం సీజ్ చేయడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఇంకా ఎవరైనా



అనుమతి పొందకుండా వుంటే తమ వాహన వివరాలతో వెంటనే రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్‌ను సంప్రదించాలని అన్నారు.సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాల సేవలు పొందడం కొరకు ప్రజలు ఫోన్ నెం.14420ను సంప్రదించాలని సూచించారు.

# సాఫీగా సాగుతున్న రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుల పరిశీలన..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ సాఫీగా సాగుతున్నది. బుధవారం రెండు బ్యాంకు శాఖలు గురువారం మరో మూడు బ్యాంకు శాఖలకు సంబందించిన ధరఖాస్తుల పరిశీలన విజయవంతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు తరలి వస్తుండడంతో బ్యాంకు శాఖల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశారు.ఎండ వేడి బారిన పడకుండా కౌంటర్‌లకు వేర్వేరుగా పైన టెంట్లు వేసి, కింద కార్పెట్ లు పరిచారు.చల్లని మంచి నీటితో పాటు ఎయిర్ కూలర్లు కూడా ఏర్పాటు చేశారు.అభ్యర్థులు గందరగోళానికి గురి కాకుండా గోడపై జాబితా అంటించడంతో పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలోని ముందు హాల్‌లోనే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.మైకుల ద్వారా అభ్యర్థులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. కాగా శుక్రవారం ఉ.10.00 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా గోదావరి ఖని (శివాజీ నగర్), శాఖ, విట్టల్‌నగర్ శాఖ, లక్ష్మీనగర్ శాఖ, ఎస్‌సిసిఎల్ శాఖకు సంబంధించిన ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ జరుగనుంది.అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ కమీషనర్ వెంకటస్వామి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.టిఎంసి మౌనిక, మెప్మా సిబ్బంది, నగరపాలక సంస్థ సిబ్బంది, ఆయా బ్యాంక్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక 4 లేబర్‌కోడ్ల రద్దుకు పోరాడుదాం..

**- సింగరేణి సివిక్ విభాగంలో 139వ మే-డే పోస్టర్ ఆవిష్కరణ..**

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ఆర్‌జీ-1 డివిజన్ పరిధిలోని ఉదయనగర్ సివిక్ విభాగంలో 139వ మే-డే పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఐఎఫ్‌టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు.మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ, ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని ఆయన అన్నారు.అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయరంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని ఆయన అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా నాయకులు ఐ.రాజేశం, ఎడ్ల రవికుమార్, దీక్ష కుమారి, రాజేశ్వరి, సాయి, హరి, జే.లక్ష్మి, మమత, దుర్గ, సంపత్ పోసమ్మ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ముస్లీం యువతి వివాహనికి..

## - వీహెచ్‌ఆర్ చేయూత..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్‌కు చెందిన నిరుపేద ముస్లిం కీర్తిశేషులు అజీమ్ కుమార్తె ఆఫీఫా వివాహ ఖర్చులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆదేశానుసారం వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.మాజీ కో అప్షన్ మేంబర్ తస్నిమ్‌భాను-జహీద్‌పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా తస్నిమ్‌భాను మాట్లాడుతూ సప్తసముద్రాల అవుతల అమెరికాలో వున్నా కూడా రామగుండం నియోజకవర్గంలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారి సమస్యలు పరిష్కారించే విధంగా ఆర్థిక సహాయం అందించడంలో వ్యాల్ల హరీష్‌రెడ్డి ముందుంటారన్నారు. ముస్లిం సమాజంలో వారి సేవల వలన చాలా మంది పేద కుటుంబాలు లబ్దిపొందుతున్నాయని వారికి రామగుండం నియోజకవర్గం ముస్లిం సమాజం తరుపున ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా వ్యాల్ల హరీష్‌రెడ్డి గత 5 సంవత్సరాలుగా అనేక పేదముస్లిం యువతుల వివాహలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో 500మంది ముస్లిం పేదకుటుంబాలకు రంజాన్ తోఫా నిత్యవసర సరుకుల పంపణి చేసి పేద కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునే అవకాశం కల్పించిన వ్యాల్ల హరీష్‌రెడ్డికి రామగుండం నియోజకవర్గ ముస్లిం తరుపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొలాడి శ్రీనివాస్ రావు, బూరుగు వంశీకృష్ణ, రొడ్డ సంపత్, కొల్లూరి ప్రసాద్, షఫీఖాన్, ముస్లిం మతపెద్దలు తహసీన్, జానీమియా, ఖాజామయినోద్దీన్, షాకీర్‌మౌలానా, ఫరూక్ బాయ్,పర్వీన్ రహీమా తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించిన కమిషనర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణశ్రీ ఆదేశించారు. గురువారం అశోక్‌నగర్ ఉపరితల జలాశయం ఆవరణలోని పట్టణ ప్రకృతి వనం పరిశీలించారు.అమృత్ పథకంలో భాగంగా ఉద్యానవనాలు, పచ్చదనం పెంపొందించేందుకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకొని అమృత్ మిత్రల సహాకారంతో నగరంలోని పట్టణ ప్రకృతి వనాలను పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని ఉపరితల జలాశయాల పరిధిలో మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు.ఫైవింక్లయిన్ ఏరియాలో నిర్మిస్తున్న కల్వర్ట్ వద్ద ప్రమాదాలు జరగకుండా సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.విట్టల్‌నగర్‌లో డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. 27,29,7వ డివిజన్‌లలో కూడా పర్యటించి అభివృద్ది పనులకు సంబంధించి పలుసూచనలు చేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, ఎఇ తేజస్విని, టిపిఎస్ నవీన్, తదితరులు ఉన్నారు.

# కాశ్మీర్‌లో పర్యాటకులను కిరాతకంగా చంపిన..

**- పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలి..**

**- ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్..**

గోదావరిఖని, జనంసాక్షి : కాశ్మీర్‌లోని పహల్గాంలో మారుపోలీసు వేషంలో వచ్చి విచక్షణ రహితంగా పర్యాటకులపై



బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని గురువారం ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఆర్గనైజేషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు షేక్ హాజీ అలీ వర్కింగ్ ప్రెసిడెంట్, మీర్‌జాకీర్ అలీ, షేక్ హుస్సేన్ బాజీ మాట్లాడుతూ భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమీషా రాజీనామా చేయాలని, ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు 50 లక్షలు నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుస్సేన్, జానీ, మునవర్, షఫీ ఆటో, మోయిన్, సమీర్ సోహెల్, షానవాజ్, అఫ్జల్, తాజ్, సయ్యద్ గౌస్ పాషా, అన్వర్, బుర్హాన్, అంకుష్, నిజాం తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల నిరసన..

**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామాన్ని. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో



విలీనం చేయటాన్ని నిరసిస్తూ. గురువారం లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ ఉపాధి హామీ కూలీలు నిరసన వ్యక్తం చేసారు. రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేస్తే గ్రామస్తులంతా ఉపాధహామీ పతకాన్ని కోల్పోతామని. ఇప్పటికైనా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింఘ్ ప్రత్యేక చొరవ తీసుకొని. లింగాపూర్ గ్రామ విలీన ప్రక్రియను అడ్డుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అర్షనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్. మాజీ ఎంపిటీసీ ఇరికిల్ల పద్మ శంకరయ్య. నిమ్మరాజుల రవీ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాంలో నేడు విద్యుత్ సరఫరా బందు..

**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండలంలోని ఆకనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో స్ట్రక్చర్ పెయింటింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో నేడు శుక్రవారం మండలంలోని ఆకనపల్లి. సోమనపల్లి. ఎగ్లాస్పూర్. పొట్యాల. వీసంపేట. మద్దిర్యాల. బ్రాహ్మణపల్లి. అంతర్గాం. గోలివాడ.మొర్మూర్.ఎల్లంపల్లి గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి. 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని. ఇందుకు ప్రజలు. రైతులు సహకరించాలని ట్రాన్స్ కో ఏఈ శంకర్ గురువారం ప్రకటనలో కోరారు.